

# చదువు



## అడవిలో ఆఫీసర్



అటవీ శాఖలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఉద్యోగాలు ఇంటర్ అర్హతతో ఉంటాయి. అభ్యర్థులను ఎంపిక చేయడానికి ముందు నడక పరీక్ష పెడతారు. ఇందులో భాగంగా పురుషులైతే 25 కి.మీ., మహిళలు 16 కి.మీ. దూరాన్ని 4 గంటల్లో పూర్తిచేయాలి. ఇలా విజయవంతంగా నడక పూర్తిచేసినవారికి రాతపరీక్ష నిర్వహిస్తారు. ఇందులో రెండు ఆబ్జెక్టివ్ ప్రశ్నపత్రాలు ఉంటాయి. ఒక్కో ప్రశ్నపత్రం వంద మార్కులకు ఉంటుంది. పేపర్-1లో జనరల్ నాలెడ్జ్, పేపర్-2లో జనరల్ మ్యాథ్స్ నుంచి పదో తరగతి స్థాయిలో ప్రశ్నలు ఉంటాయి.

# ఇంటర్‌తో ఇవిగో ఉద్యోగాలు!

**ఇంటర్మీడియట్ విద్యార్హతతో కేంద్ర, రాష్ట్ర స్థాయుల్లో ఉన్నత ఉద్యోగాలను అందుకునే అవకాశం ఉంది. వీటి భర్తీ కోసం ఏటా యూపీఎస్సీ, ఎస్ఎస్‌సీలతోపాటు పలు ఇతర సంస్థలు నోటిఫికేషన్లను విడుదల చేస్తున్నాయి. కొన్ని ఉద్యోగాలకు ఇంటర్‌లో అన్ని గ్రూప్‌ల అభ్యర్థులూ, మరికొన్నిటికి కేవలం ఎంపీసీ వారు అర్హులు. వాటికి ఆయా ప్రకటనలు వెలువడినప్పుడు దరఖాస్తు చేసుకోవాలి.**

పెద్ద ఉద్యోగాలకు పెద్ద చదువులు చదవాలనే మాట కొంతవరకు వాస్తవం కావచ్చు. కానీ, ప్లస్‌టూతోనే చిన్నవయసులో మంచి ఉద్యోగాల్లో చేరి ఉన్నతస్థాయికి చేరుకునే అవకాశం మాత్రం ఉంది. అందులో కొన్ని సంస్థలు క్యాలెండర్ ప్రకారం పోస్టుల భర్తీని నిర్వహిస్తున్నాయి. ఆ వివరాలను తెలుసుకొని సన్నద్ధత ప్రారంభిస్తే ఉద్యోగ జీవితంలో త్వరగా స్థిరపడవచ్చు.

## ఆర్మీలో ఉన్నతాధికారి

ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌ల్లో ఆఫీసర్ ఉద్యోగాలకు యూపీఎస్సీ ఏడాదికి రెండుసార్లు ఎన్‌డీఏ & ఎన్ఏ రాతపరీక్షను నిర్వహిస్తోంది. ఇంటర్ అర్హతతో లభించే ఉన్నత స్థాయి ఉద్యోగం ఇదే. ఇందులోని ఆర్మీ వింగ్ పోస్టులకు ఇంటర్ అన్ని గ్రూపుల విద్యార్థులూ దరఖాస్తు చేసుకోవచ్చు. ఎంపికైనవాళ్లు మూడేళ్లపాటు పుణెలోని నేషనల్ డిఫెన్స్ అకాడమీ (ఎన్‌డీఏ)లో డిగ్రీ చదవాలి. వీరికి జేఎన్‌యూ న్యూదిల్లీ సర్టిఫికెట్ ప్రదానం చేస్తుంది. అనంతరం ఏడాదిపాటు ఐఎంఏ డెహ్రాడూన్‌లో శిక్షణ నిర్వహిస్తారు. విజయవంతంగా శిక్షణ పూర్తిచేసుకున్నవారిని లెఫ్టినెంట్ హోదాతో ఆర్మీలోకి తీసుకుంటారు. ఆర్మీ వింగ్ (ఎన్డీఏ)కు బాలురు మాత్రమే అర్హులు. వయసు 16 1/2 - 19 1/2 ఏళ్లలోపు ఉండాలి. అభ్యర్థులు కనీసం 157 సెం.మీ. ఎత్తు ఉండడం తప్పనిసరి.

## కేంద్ర ప్రభుత్వ వివిధ విభాగాల్లో!

స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్‌సీ) కంబైన్డ్ హయ్యర్ సెకెండరీ లెవెల్ (సీహెచ్ఎస్ఎల్)లో కేంద్ర ప్రభుత్వానికి చెందిన వివిధ విభాగాల్లో ఉద్యోగాలను భర్తీ చేస్తుంది. లోవర్ డివిజన్ క్లర్క్ / జూనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్, పోస్టల్ / సార్టింగ్ అసిస్టెంట్ పోస్టులను సీహెచ్ఎస్ఎల్ ద్వారా భర్తీ చేస్తారు. అభ్యర్థులను మూడు అంచెల్లో జరిగే పరీక్షల ద్వారా ఎంపిక చేస్తారు. ఏటా ప్రకటన వెలువడుతుంది.

## రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో

రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన వివిధ శాఖలు, కార్యాలయాల్లో జూనియర్ అసిస్టెంట్ పోస్టులను గ్రూప్ -4 పరీక్షతో భర్తీ చేస్తారు. పరీక్షలో రెండు పేపర్లు ఉంటాయి. అవి: జనరల్ స్టడీస్, సెక్రటేరియల్ ఎబిలిటీస్. ఎంపికైనవాళ్లు పంచాయతీరాజ్, రోడ్లు-భవనాలు, జిల్లా పరిషత్, కలెక్టరేట్, ఎమ్మార్వో కార్యాలయం, సచివాలయం మొదలైన చోట్ల విధులు నిర్వర్తిస్తారు. ఈ పరీక్షను రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్లు (ఏపీపీఎస్సీ / టీఎస్‌పీఎస్సీ)లు నిర్వహిస్తాయి.



## సబార్డినేట్ సర్వీసుల్లో స్టెనోగ్రాఫర్లు

ఇంటర్ అర్హతతో స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్‌సీ) స్టెనోగ్రాఫర్ ఉద్యోగాలనూ భర్తీ చేస్తోంది. ఇందులో గ్రేడ్-సి, గ్రేడ్-డి పోస్టులు ఉంటాయి. వీటికి ఎంపికైనవాళ్లు కేంద్ర మంత్రిత్వ శాఖలు, కేంద్ర ప్రభుత్వానికి చెందిన వివిధ కార్యాలయాలతోపాటు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఉన్న కేంద్రానికి చెందిన సబార్డినేట్ ఆఫీసుల్లో విధులు నిర్వర్తిస్తారు. ఆన్‌లైన్ పరీక్ష, స్కిల్ టెస్టుల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఇంటర్ పూర్తిచేసిన విద్యార్థులు స్టెనోగ్రఫీ నేర్చుకుంటే వీటికి పోటీపడవచ్చు.

## ఎయిర్ ఫోర్స్

ఇంటర్‌లో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులైతే గ్రూప్-వై నాన్-టెక్నికల్ ట్రేడ్‌లో ఎయిర్‌మెన్ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోవచ్చు. ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్టు, రాతపరీక్ష, మెడికల్ టెస్టుల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఇంగ్లిష్, రీజనింగ్, జనరల్ అవేర్‌నెస్ అంశాల్లో ప్రశ్నలు వస్తాయి. గ్రూప్-వైలో ఆటోమొబైల్ టెక్నీషియన్, గ్రౌండ్ ట్రెయినింగ్ ఇన్‌స్ట్రక్టర్, ఎయిర్‌ఫోర్స్ పోలీస్ పోస్టులకు ఇంటర్‌లో అన్ని గ్రూప్‌ల వారూ అర్హులే.

## రైల్వే

జూనియర్ క్లర్క్ కం టైపిస్ట్ పోస్టులను ఇంటర్ విద్యార్హతతో భర్తీ చేస్తారు. రెండంచెల్లో నిర్వహించే రాతపరీక్షలో చూపిన ప్రతిభ ద్వారా నియామకాలు చేపడతారు.

## రక్షణ బాధ్యతలు



పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు కానిస్టేబుల్ పోస్టులను ఇంటర్ అర్హతతో భర్తీ చేస్తుంది. వీటిలో సివిల్, ఏఆర్, ఎస్ఏఆర్ సీపీఎల్, ఎస్‌పీఎఫ్, డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఫైర్ సర్వీసెస్, జైళ్ల శాఖలో వార్డర్స్ మొదలైన పోస్టులు ఉంటాయి. మొదట ప్రిలిమ్స్ నిర్వహించి ఇందులో అర్హత సాధించినవారికి దేహదార్ఢ్య పరీక్ష తరువాత ఫిజికల్ ఎఫిషియన్సీ పరీక్ష జరుపుతారు. చివరగా మెయిన్స్ నిర్వహించి అందులో పొందిన మార్కుల ఆధారంగా ఉద్యోగాలను భర్తీ చేస్తారు.

## గ్రామస్థాయి అధికారి

విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ (వీఆర్ఓ) పోస్టులను పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ల ద్వారా భర్తీ చేస్తారు. రాత పరీక్షలో చూపిన ప్రతిభ ద్వారా ఉద్యోగానికి ఎంపిక చేస్తారు.

## క్లర్కులు, స్టోర్ కీపర్లు

ఏ గ్రూప్‌తోనైనా ఇంటర్ 60 శాతం మార్కులతో పాసైనవాళ్లు ఆర్మీలో సోల్జర్ క్లర్క్, స్టోర్ కీపింగ్ టెక్నికల్ పోస్టులకు అర్హులు. ఇంటర్‌లో ప్రతి సబ్జెక్టులోనూ కనీసం 50 శాతం మార్కులు రావాలనే నిబంధన కూడా ఉంది. వయసు పరిమితి 17 1/2 నుంచి 23 ఏళ్లలోపు ఉండాలి. ఈ ఉద్యోగాలకు ఏడాదికి రెండుసార్లు ప్రకటనలు వెలువడతాయి. ఆయా ప్రాంతాలవారీగా రిక్రూట్‌మెంట్ ర్యాలీలు నిర్వహించి నియామకాలు చేపడతారు.

## ఎంపీసీ వారికి ఎన్నో అవకాశాలు

**ఎన్డీఏ:** ఇంటర్ ఎంపీసీ విద్యార్థులు ఎన్డీఏ & ఎన్ఏ పరీక్షతో ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌ల్లో ఆఫీసర్ ఉద్యోగాలను సొంతం చేసుకోవచ్చు. ఈ విధానంలో ఎంపికైనవారు బీఎస్సీ, బీటెక్ కోర్సులను ఉచితంగా చదువుకోవచ్చు. అనంతరం శిక్షణ ఇస్తారు. ఆ తర్వాత ఆఫీసర్ హోదాతో ఉద్యోగంలో చేరవచ్చు. యూపీఎస్సీ ఏడాదికి రెండు సార్లు ఈ పరీక్షను నిర్వహిస్తుంది. ఎన్‌డీఏతో ఎయిర్‌ఫోర్స్‌లో పైలట్ కూడా కావచ్చు.

**నేవీలో క్యాడెట్ ఎంట్రీ స్కీం:** ఇంటర్ ఎంపీసీ విద్యార్థులు 10+2 బీటెక్ క్యాడెట్ ఎంట్రీ స్కీం ద్వారా కేరళ ఎజిమాలలోని నేవల్ అకాడెమీలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ లేదా మెకానికల్ బ్రాంచీల్లో నాలుగేళ్లపాటు ఇంజినీరింగ్ విద్యను ఉచితంగా అభ్యసించవచ్చు. అనంతరం నేవీలోనే సబ్-లెఫ్టినెంట్ హోదాతో విధులు కొనసాగించవచ్చు. జేఈఈ మెయిన్స్ లో సాధించిన స్కోర్ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

**ఆర్మీలో టెక్నికల్ ఎంట్రీ:** ఇంటర్ ఎంపీసీ గ్రూప్ విద్యార్థులకు ఇంజినీరింగ్ విద్యతోపాటు లెఫ్టినెంట్ ఉద్యోగాన్ని అందిస్తోంది ఇండియన్ ఆర్మీ. ఇందుకోసం 10+2 టెక్నికల్ ఎంట్రీ స్కీమ్ కోర్సులో అర్హత సాధించాలి. షార్ట్‌లిస్ట్ చేసిన అభ్యర్థులకు రెండు దశల్లో వివిధ పరీక్షలు నిర్వహించి నియామకాలు చేపడతారు. అన్ని విభాగాల్లోనూ అర్హత సాధించినవారికి బీటెక్ చదువుతోపాటు శిక్షణ ఇస్తారు. విజయవంతంగా శిక్షణ, కోర్సు పూర్తి చేసినవారికి ఆర్మీలో శాశ్వత ప్రాతిపదికన లెఫ్టినెంట్ హోదాతో ఉద్యోగం సొంతమవుతుంది. ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథమేటిక్స్ సబ్జెక్టుల్లో 70 శాతం మార్కులతో ఇంటర్ ఉత్తీర్ణులు దరఖాస్తు చేసుకోవచ్చు. కనీస ఎత్తు 157.5 సెం.మీ. ఉండాలి.



**నేవీ:** భారతీయ నావికాదళం సైలర్-సీనియర్ సెకెండరీ రిక్రూటర్స్ (ఎస్ఎస్ఆర్), ఆర్టిఫీషర్ అప్రెంటిస్ (ఏఏ) పోస్టులకు ఇంటర్ ఎంపీసీ విద్యార్థులు అర్హులు. రాతపరీక్ష, ఫిజికల్, మెడికల్ టెస్టుల ద్వారా నియామకాలు చేపడతారు. ఇంటర్లో మ్యాథ్స్, ఫిజిక్స్‌తోపాటు కెమిస్ట్రీ/ బయాలజీ/ కంప్యూటర్ సైన్స్ వీటిలో ఏదో ఒక సబ్జెక్టు చదివుండాలి. ఆర్టిఫీషర్ అప్రెంటిస్ పోస్టులకు ఈ సబ్జెక్టుల్లో కనీసం 60 శాతం మార్కులు ఉండాలి. ఈ రెండు పోస్టులకూ కేవలం పురుష అభ్యర్థులే అర్హులు. శిక్షణ అనంతరం అభ్యర్థులకు కేటాయించిన బ్రాంచ్/ ట్రేడ్లో ఏదైనా నేవీ కేంద్రంలో తర్వాత దశ ట్రెయినింగ్ ఉంటుంది. శిక్షణ సమయంలో రూ.14600 స్టైపెండ్ చెల్లిస్తారు. ఉద్యోగంలో చేరిన వారికి రూ.21,700- రూ.69,100 వేతన శ్రేణితో జీతం లభిస్తుంది. దీంతోపాటు మిలటరీ సర్వీస్ పే రూ.5200, గ్రూప్-ఎక్స్ పే రూ.6200 (ఏఏ పోస్టులకు), డీఏ ప్రతినెలా లభిస్తాయి. అన్ని ప్రోత్సాహకాలూ కలుపుకుని ప్రారంభంలోనే రూ.40 వేల వరకు వేతన రూపంలో పొందవచ్చు. సైలర్/ఏఏగా విధుల్లో చేరినవారు మాస్టర్ చీఫ్ పెట్టీ ఆఫీసర్ (సుబేదార్) హోదా వరకు చేరుకోవచ్చు.

**ఎయిర్ ఫోర్స్:** గ్రూప్-ఎక్స్, గ్రూప్-వై పోస్టులకు ఎయిర్ ఫోర్స్ నియామకాలను చేపడుతోంది. ఎక్స్ విభాగానికి ఎంపికైనవాళ్లు టెక్నికల్ ట్రేడ్‌ల్లోనూ, వైలో ఎంపికైనవాళ్లు మెడికల్ ట్రేడ్‌ల్లో విధులు నిర్వర్తిస్తారు. ఇంటర్‌లో 50 శాతం మార్కులతో మ్యాథ్స్, ఫిజిక్స్ సబ్జెక్టులతో ఉత్తీర్ణులైనవారు ఈ గ్రూప్ ఎక్స్, వై విభాగాలకు దరఖాస్తు చేసుకోవచ్చు.

**ఆర్మీ:** సోల్జర్ టెక్నికల్, సోల్జర్ టెక్నికల్ (ఏవియేషన్ అండ్ ఎమ్యునిషన్ ఎగ్జామినర్) పోస్టులకు ప్రతి సబ్జెక్టులోనూ కనీసం 40 శాతం మార్కులతోపాటు కనీసం 50 శాతం మార్కులతో ఇంటర్ ఎంపీసీ గ్రూప్‌లో ఉత్తీర్ణత సాధించినవారు దరఖాస్తు చేసుకోవచ్చు. వయసు 17 1/2 - 23 ఏళ్లలోపు ఉండాలి.

**సీఐఎస్ఎఫ్‌లో కానిస్టేబుల్ ఫైర్:** సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) ఫైర్ క్యాడర్‌లో కానిస్టేబుల్ పోస్టులకు సైన్స్ గ్రూప్‌తో ఇంటర్ ఉత్తీర్ణులైనవారు పోటీపడవచ్చు. పీఎస్టీ, పీఈటీ, రాతపరీక్ష, మెడికల్ టెస్టుల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఎత్తు కనీసం 170 సెం.మీ. ఉండాలి. పీఎస్టీ, పీఈటీ పరీక్షల్లో అర్హత సాధిస్తేనే రాతపరీక్షకు అనుమతిస్తారు. వంద మార్కులకు రాతపరీక్షను నిర్వహిస్తారు.

## లైబ్రరీ

కాంపిటీటివ్ ఎగ్జామ్స్, అకడమిక్, ప్రవేశపరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల కోసం ఇటీవల మార్కెట్‌లోకి విడుదలైన పుస్తకాల వివరాలు.

### ఆర్ఆర్‌బీ, పోస్టల్, జీకే





1) ఆర్ఆర్‌బీ గ్రూప్-డి టాప్ 25 ప్రీవియస్ పేపర్స్ (తెలుగులో), పేజీలు: 176, ధర: రూ. 139

2) టాప్ 27 మోడల్ పేపర్స్ (ఇంగ్లిష్‌లో), పేజీలు: 208, ధర: రూ. 159

3) పోస్ట్‌మాన్/మెయిల్ గార్డ్ టాప్ 29 మోడల్ పేపర్స్ (తెలుగులో), పేజీలు: 192, ధర: రూ. 149





4) టాప్ 29 మోడల్ పేపర్స్ (ఇంగ్లిష్‌లో), పేజీలు: 192, ధర: రూ. 159 5) జనరల్ నాలెడ్జ్ - 2018 తెలుగులో పేజీలు: 448, ధర: రూ. 99 ఇంగ్లిష్‌లో పేజీలు: 320, ధర: రూ. 59 ప్రచురణ: విజేత కాంపిటీషన్స్

## నోటీస్ బోర్డు

### ప్రభుత్వ ఉద్యోగాలు

#### హెచ్ఎంటీలో స్పెషలిస్ట్ ట్రెయినీలు

బెంగళూరులోని హెచ్ఎంటీ మెషీన్ టూల్స్ లిమిటెడ్ దేశవ్యాప్తంగా ఉన్న యూనిట్లలో కింది ఖాళీల భర్తీకి దరఖాస్తులు. **పోస్టు-ఖాళీలు:** స్పెషలిస్ట్ ట్రెయినీ-25.

**అర్హత:** ఎంటెక్ (మెకానికల్/ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రానిక్స్) ఉత్తీర్ణత.

**వయసు:** 30 ఏళ్లు మించకూడదు.

**దరఖాస్తు:** ఆఫ్‌లైన్.

**చివరితేది:** 25.05.2018.

**వెబ్‌సైట్:** www.hmtindia.com

#### పీజీసీఐఎల్‌లో ఫీల్డ్ ఇంజినీర్లు

పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (పీజీసీఐఎల్)కు చెందిన ఈస్టర్న్ రీజియన్ (ఝార్ఖండ్)లో ఒప్పంద ప్రాతిపదిక పోస్టులకు దరఖాస్తులు.

**పోస్టు-ఖాళీలు:** ఫీల్డ్ ఇంజినీర్- 12, ఫీల్డ్ సూపర్‌వైజర్- 10.

**అర్హత:** బీఈ/ బీటెక్/ బీఎస్సీ (ఇంజినీరింగ్) లేదా ఇంజినీరింగ్ డిప్లొమాతోపాటు సంబంధిత రంగంలో పని అనుభవం ఉండాలి. **వయసు:** 29 ఏళ్లు మించకూడదు. **ఎంపిక:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా. **దరఖాస్తు:** ఆన్‌లైన్. **చివరితేది:** 07.05.2018.

**వెబ్‌సైట్:** www.powergridindia.com

#### విశాఖ జిల్లాలో బ్యాక్‌లాగ్ ఖాళీలు

విశాఖపట్నం జిల్లా కలెక్టర్ కార్యాలయం- వివిధ శాఖల్లో బ్యాక్‌లాగ్ ఖాళీల భర్తీకి ఎస్సీ, ఎస్టీ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

**పోస్టు-ఖాళీలు:** జూనియర్ అసిస్టెంట్- 09, టైపిస్ట్- 02.

**అర్హత:** ఏదైనా డిగ్రీ, హయ్యర్ గ్రేడు తెలుగు టైప్‌రైటింగ్ పరీక్ష ఉత్తీర్ణత, కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి. **వయసు:** 18 నుంచి 47 ఏళ్ల మధ్య ఉండాలి. **దరఖాస్తు:** ఆన్‌లైన్. **చివరితేది:** 15.05.2018. **వెబ్‌సైట్:** http://visakhapatnam.nic.in/

#### మంచిర్యాల జిల్లాలో అంగన్‌వాడీ ఖాళీలు

తెలంగాణ మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖకు సంబంధించి మంచిర్యాల జిల్లా ఐసీడీఎస్ ప్రాజెక్టుల్లో అంగన్‌వాడీ పోస్టులకు మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు. **ఐసీడీఎస్ ప్రాజెక్టు:** మంచిర్యాల, బెల్లంపల్లి, లక్సెట్టిపేట్, చెన్నూర్. **పోస్టులు:** అంగన్‌వాడి టీచర్, మినీ అంగన్‌వాడీ టీచర్, ఆయా. **అర్హత:** పదోతరగతి ఉత్తీర్ణత. **వయసు:** 21-35 ఏళ్ల మధ్య ఉండాలి. **ఎంపిక:** పదో తరగతి మార్కులు, ఇతర నిబంధనల ఆధారంగా. **దరఖాస్తు:** ఆన్‌లైన్. **చివరితేది:** 10.05.2018. **వెబ్‌సైట్:** mis.tgwdcw.in

### ప్రవేశాలు

#### టీఎస్ ఎస్సీ స్టడీ సర్కిల్ ఉచిత శిక్షణ

హైదరాబాద్‌లోని తెలంగాణ స్టేట్ ఎస్సీ స్టడీ సర్కిల్- యూపీఎస్సీ సీశాట్ 2019, గ్రూప్స్, ఎస్సెస్సీ, బ్యాంకు, పోలీస్, ఆర్ఆర్‌బీ తదితర నియామక పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు ఉచిత శిక్షణలో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది. **అర్హత:** ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత. తెలంగాణకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులై ఉండాలి. **ఎంపిక విధానం:** సీశాట్ శిక్షణకు ప్రాథమిక/ ప్రధాన పరీక్షలు; ఇతర పరీక్షల శిక్షణకు ప్రవేశపరీక్ష ఆధారంగా. **ఆన్‌లైన్ దరఖాస్తు చివరితేది:** సీశాట్ శిక్షణకు మే 23; ఇతర పరీక్షల శిక్షణకు మే 15. **సీశాట్ ప్రాథమిక పరీక్ష తేది:** 10.06.2018. **వెబ్‌సైట్:** http://tsstudycircle.in/

### వాక్ ఇన్స్

#### ఈసీఐఎల్‌లో జూనియర్ ఆర్టిసన్

ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీఐఎల్)లో ఒప్పంద ప్రాతిపదికన జూనియర్ ఆర్టిసన్ ఖాళీలు.

**పోస్టు-ఖాళీలు:**

జూనియర్ ఆర్టిసన్- 04.

**అర్హత:** ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రికల్/ కంప్యూటర్స్/ ఇన్‌స్ట్రుమెంటేషన్‌లో ఐటీఐ ఉత్తీర్ణతతోపాటు పని అనుభవం ఉండాలి.

**వయసు:** 25 ఏళ్లు మించకూడదు.

**ఎంపిక విధానం:** రాత, ట్రేడ్ పరీక్షల ఆధారంగా.

**ఇంటర్వ్యూ తేది:** 09.05.2018.

**వేదిక:** ఈసీఐఎల్ బ్రాంచి ఆఫీస్, రెండో అంతస్తు, ఎల్ఐసీ బిల్డింగ్, బెంగళూరు.

**వెబ్‌సైట్:** www.ecil.co.in

పూర్తి వివరాలు, మరిన్ని నోటిఫికేషన్ల కోసం www.eenadupratibha.net చూడవచ్చు.